ముఖ్యమంత్రి కార్యాలయం

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన తేది:13-12-2014

ఈ నెల 16న ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరగనున్నది. నూతన మంత్రుల ప్రమాణ స్వీకారం రాజ్ భవన్ లో జరగనున్నది.

ఈ నేపధ్యంలో శాసనసభ చీఫ్ విప్ గా కరీంనగర్ జిల్లా ధర్మపురి శాసన సభ్యుడు కొప్పుల ఈశ్వర్ ను, విప్ లుగా నిజామాబాద్ జిల్లా కామారెడ్డి శాసనసభ్యుడు గంపాగోవర్ధన్ ను, నల్గొండ జిల్లా ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆదిలాబాదు జిల్లా చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదేలులను ప్రభుత్వం నియమించనున్నది.

నాలుగు లేదా ఆరుగురు శాసనసభ్యులు పార్లమెంటరీ సెక్రెటరిలుగా ముఖ్యమంత్రి ప్రకటించనున్నారు. వారిలో కొత్తగూడెం శాసనసభ్యుడు జలగం వెంకట్రావు, మహబూబ్ నగర్ శాసనసభ్యుడు శ్రీ.శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉండనున్నారు. అదే విధంగా 5 గురు లేదా 6 గురు శాసనసభ్యులకు కార్పోరేషన్ చేర్మెన్ లుగా ప్రభుత్వం నియమించుచున్నది.

(సిపిఆర్ఓ టు సియం)